# ఇతరులు లోనికి రాకూడదు

అసలు సున్నిపిండితో ఓ గుంటట్ని తయారు చేసిందట ఆ మహాతల్లి.

దేవతలన్న పేరే గాని వాళ్ళకు కామన్సెన్స్ వుండదల్లే వుంది. బాత్ రూం కట్టించుకుంటే, కనీసం సింపుల్ గా తలుపు వేసుగుంటె సున్ని పిండితో ఒక గుంటడ్నిచేసి గుమ్మందగ్గర కూర్చోబెట్టడం వుండదుకదః తలంటోసు గుంటోందయ్యా - ఆవిడ జగన్మాతః ఆ నలుగుపిండిని వేస్టు చేయత మెందుకని ఆవిడకో అయిడియా వచ్చి వుంటుంది. జగన్మాతకు

కూడా ఇలాంటి తల్లక్రిందులు ఆలోచనలు ఎలావస్తాయో నాకు బోధపడకుండా వుంది. ఇప్పటికి పల్లెటూళ్లలో ఆడవాళ్లు నూతిదగ్గర, దొడ్లో, చెట్టుక్రింద ఇటుకరాతిమీద కూర్చుని పులుసు పోయించుకుని తలంటోసుగుంటూ వుంటారు. జగన్మాత తలంటోసు గుంటూంటే పులుసెవరు పోశారో....

పులుసు పోసేందుకు మరోపిండితో మరో బొమ్మను గాని, సాటీ గరల్ను కాని సృష్టించి వుండవచ్చు. ఒక వేళ ఆ వెర్రితల్లి పిల్లవాడ్ని చేసిందికాని ఒక మాంచి యంగ్ గరల్ను చేసి గుమ్మం దగ్గర కాపలా పెట్టివుంటే శివుడు గుమ్మం దాటకుండానే మరేదో అఘాయిత్యం చేసివుండును. బోయిని సృష్టించడంలో ఆ మహాతల్లి చిన్న లవుక్యం ప్లే చేసింది. ఈ వెర్రి పీనుగు ఎలాగు పాదర్ను అటకాయిస్తాడు ఆ కోపిష్టి మొగుడు పీడి అంతుచూస్తాడు. అప్పుడు ఈ వంకమీద తను శివుడుగారికి రైట్ ఎబవుటు టరన్ చెప్పవచ్చు అని వూహించి వుంటుంది.

అయినా "ఇతరులు లోనికి రాకూడదు. అని బోర్డు కట్టేస్తే సరిపోయేది. ఈ మాత్రానికి పిండిబొమ్మను చేసి గుమ్మందగ్గర కూర్చోబెట్టడం దేనికంట.

అయినా ఆ మగాడికి శివుడు గారికి అంత తొందరేల.

తలంటోసుంగుంటున్న ఆడదానితో తన కేమిపని?

అంత అనుమానమా మనిషికి కాదు. దేవుడికి

బోపలెవరన్నా వున్నారని అనుమానం వుంటే నరికేయవచ్చు కాని. గేటుదగ్గర కూర్చోపెట్టిన గుంటడ్ని అమాంతం పీక తెగ వెయ్యటమే!

పెళ్ళాంమీద మనసుంటే వుండవచ్చు - ఆహా. కాదనము అందుకని దారిలో అడ్డమైన వాళ్ళందర్ని నరికేసెయ్యటమే!

భార్యల విషయంలో సాక్షాత్తూ దేవతలే ఇంత అసందర్భంగా ప్రవర్తిస్తే ప్రతి సంవత్సరం ఈస్టోరీ చెప్పుకునే మనుష్యులు ఇంకెంత అసందర్భంగా ప్రవర్తిస్తారో వూహించటం కష్టం: దట్సాల్ రైట్.

జరిగిందేదో జరిగి పోయింది.

ఆ కుర్రాడికి గజాసురుడి తలకాయ తెచ్చి అతికించడమేమి?

తన తలకాయలాంటి తలకాయ అంటించాలని తోచలేదా?

ఏనుగు తలకాయతెచ్చి అంటించాడు కాని అలాటి తలకాయ వున్నవాడికి ఎక్కడున్నా పెళ్ళవుతుందా! అబ్సర్డ్ —

అందుకే ఆ పూర్ బోయ్‌కి పెళ్ళికాలేదు.

పెళ్ళాడేందుకు ఏ ఆడపిల్లా ముందుకురాలేదు

అందుకని ఆ వినాయకుడికి ఆడిట్ ఆఫీసరు ఎకవుంటెంటులాటి ఉద్యోగం ఒకటి తగిల్చి దిక్కుమాలిన అబ్జెక్షన్స్ అన్నిటికీ నువ్వు గణాధిపుడవు అని నేంబోర్డు లగాయించారు. నిన్ను పూజించకపోతే అపనిందల పాలవుతారు. నీ ఇస్టోరీ విని అక్షంతలు వేసుకోకపోతే చవితి చంద్రుడిన్ని చూస్తే- జనం బ్లాక్ మైలవుతారు అని నీతి తయారుచేశారు.

శ్రీ కృష్ణుడిలాటి టక్కరి రాజకీయవేత్త మిల్కులో మొహం చూడటంవలన సత్రాజిత్తుతో ట్రబుల్సులో పడాల్సి వచ్చింది. నవనీత చోరుడు బ్లాక్ మెయిల్‌కి టెరిబిల్‌గా అప్ సెటయ్యాడు

అయితే జాంబవంతుడితో ఫయిట్ టాంప్ స్టోరీలా గొప్ప థ్రిల్‌గా వుంటుంది. ఒక ఫయిట్ చేయడం ఒక గర్ల్ని పెళ్ళాడటం — శ్రీకృష్ణుడు అలా పదహారు వేలమంది గర్ల్సుని పెళ్ళాడేశాట్ట. ఈ ఫిగర్ని మీరు నమ్ముతారా? పదహారు వేలమందిని పెళ్ళాడినా రెస్పెక్టు కించిత్తు తరగ లేదు మహానుభావుడికి. అయితే ఈ పెళ్ళాల పేర్లన్నీ శ్రీకృష్ణుడికి ఎలా

కంఠతావచ్చు- ఎవరింటికి ఎప్పుడు వెళ్ళాలో యివన్నీ గణాంకశాఖా-గణాధిపతి ఎకవుంట్లురాసి వుంచే వాడేమో।

వినాయకుడ్ని చూస్తే నిజంగా జాలేస్తుంది. ఏడాదికోమాటు బస్సులవాళ్లూ, స్టూడెంట్లు, అచ్చు తప్పుల్ని తప్పించడం కోసం పత్రికల వాళ్ళు దుకాణదారులు, మనీలెండర్సు తల్చుకుంటే తల్చుకోవచ్చు గాక — ఓ పెళ్ళాం సంసారం పిల్లలూ లేకుండా ఎంతకాలం?

ఏమదరూ తన కొడుకు బ్రహ్మచారిగా వుండడం యిష్టపడదు గదా।

ఓ పన్నెవడో రాలగొట్టాడు — గజాననం — యివన్నీ డిస్క్వాలిఫికేషన్లే — పెళ్ళికి. ప్రతి హార్మనీవాయించేపిల్లా "లంబోదర లకుమికర" అంటూంటే వింటూ తన మేరేజి పోస్టుపోనవుతూంటె పాపం వినాయకుడు కుడుములు తింటూ ఎలుకనెక్కి అమాయకుళ్ళా సంచరిస్తూ వుంటాడు.

సైకిలెక్కే వాడికే లేదుకదా రెస్పెక్టు ఎలుకనెక్కేవాడికి ఎందుకుంటుంది? కనీసం స్కూటరయినా- ఫర్వాలేదు ఓమోస్తరు.

వినాయకుని పెళ్ళికి అత్తార్ని స్కూటరడగమని మనమంతా సపోర్టిద్దాం.